సీఎం జగన్ పాలన.. సంక్షేమానికి చిరునామా



పోలాకి: కింజరాపువానిపేటలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఎల్.ఎన్.పేట:దబ్బపాడులో సమక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పోలాకి: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీదే విజయమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. దీర్ఘాశి సచివాలయం పరిధిలోని జనావానిపేట, కింజరాపువానిపేట, దుర్గమ్మ కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాధాన్యతాక్రమంలో గ్రామాల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని వివరించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ కేంద్రాలు, నాడు–నేడు ద్వారా బడులు, ఆస్పత్రులను అభివృద్ధి చేశామన్నారు. విమర్శించే వాళ్లకు ఎదురుప్రశ్నించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ.25లక్షలతో జనావానిపేటలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, స్థానిక నాయకులు మెండ కృష్ణారావు, పాగోటి తాత బాబు, పల్లి రామినాయుడు, మెండ చిట్టి, హైశాగి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం..

ఎల్.ఎన్.పేట: సంక్షేమ పథకాలు అమలకు చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నిలిచిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని దబ్బపాడు, తురకపేట, కృష్ణాపురం, సుమంతాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా కుటుంబాలు పొందిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. రైతులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని వివరించారు. నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల వద్దకు పరిపాలన వచ్చిందన్నారు. జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. విత్తనాలు, ఎరువుల కోసం రోజంతా నిరీక్షించే అవసరం లేకుండా గ్రామంలోని ఆర్‌బీకేల వద్దే అందిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, సర్పంచ్‌లు ముద్దాడ మోహిని, మొదలవలస యోగీశ్వరి, తొత్తడి మురళీకృష్ణ, గాది కోటేశ్వరావు, ఎంపీటీసీ పల్లి జయలక్ష్మి, పార్టీ నాయకులు లుకలాపు సుధీర్, ఈగల చిన్నారావు, బలగ గోవిందరావు, ముద్దాడ లక్ష్మణరావు, పల్లి సంజీవ్, పల్లి అప్పలనాయుడు, ఎర్ర జనార్దన, పిర్ల సీతారాం, తలసముద్రం శోభన్‌బాబు, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షుడు ఎ.వి.సురేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

అన్నసమారాధన



అన్నదానంలో పాల్గొన్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: స్థానిక తెలగ వీధిలో నిర్వహిస్తున్న నందెన్న ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నసంతర్పణ నిర్వహించారు. అన్నదానాన్ని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు, సూరి, తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రల పంపిణీ



వంట పాత్రలు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన వంట ఏజెన్సీలకు ప్రభుత్వం వంట పాత్రలు మంజూరు చేరింది. మండల కేంద్రానికి వచ్చిన వంట పాత్రలను రేషన్ బియ్యం పంపిణీ చేసే వాహనాల ద్వారా స్కూళ్లకు చేర్చారు. మండలంలోని గోపాలపెంట స్కూల్‌కు శనివారం వంట పాత్రలు చేరాయి. వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు మధు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియ పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

సారవకోట: ఓటర్ల నమోదు ప్రక్రియ పక్కాగా జరగాలని తహసీల్దార్ హనుమంతరావు సూచించారు. మండలంలోని కేశవలస, అలుదు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియను శనివారం పరిశీలించారు. శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వీఆర్వో రాము ఉన్నారు. అనంతరం కేశవలస పాఠశాలను సందర్శించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఉర్లాం విద్యార్థులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం హర్షవర్ధన్ శర్మ, పీఈటీ జ్యోతి రాణి శనివారం తెలిపారు. స్కూల్లో 8వ తరగతి చదువుతున్న కె.దుర్గ (బాక్సింగ్) డి.షణ్ముఖరావు (స్విమ్మింగ్), కె.వినయకుమార్ (వాలీబాల్) అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారన్నారు.

నడగాం చానల్ గండి పరిశీలన



అధికారులు, రైతులతో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణచైతన్య

జలుమూరు: మండలం పరిధిలోని కరవంజకు ఆనుకుని ఉన్న కృష్ణసాగరం నుంచి నరసన్నపేట మండలం పంట పొలాలకు సాగునీరు అందించే శ్రీ ఆర్ నడగాం కాలువ గండికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. కూర్మనాథపురం వద్ద పడిన గండిని వంశధార అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. కాలువ గండి పూడ్చడానికి ప్రస్తుతం తన సొంత నిధులు నుంచి పనులు పూర్తిచేశామని, శాశ్వత పనుల కోసం ఉన్నతాధికారులకు నివేదించి పనులు పూర్తిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

7, 8 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు

సరుబుజ్జిలి: ఈ నెల 7, 8 తేదీల్లో రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారి డి.బాలరాజు శనివారం ప్రకటనలో వెల్లడించారు. మొదటిరోజు బాలురు, రెండో రోజు బాలికలు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. బాల, బాలికలకు కబడ్డీ, ఖోఖో , వాలీబాల్ అంశాల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొవచ్చని, గుర్తింపు కార్డులతో హాజరుకావాలన్నారు. ఎంట్రీ ఫామ్ ముందు రోజే అందించాలన్నారు.

పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



సూచనలిస్తున్న ఏఓ మోహన్‌రావు

ఆమదాలవలస రూరల్: రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఓ మెట్ట మోహన్‌రావు అన్నారు. మండలంలో కొరపాం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా పంటలను కొనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే మద్దతు ధరతోపాటు రవాణా ఖర్చులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రవాణా కోసం వినియోగించే వాహనాలను జీపీఎస్ కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 7వ తేదీన రైతు భరోసా నిధులు ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం సలహా మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఎస్.రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

జూద శిబిరంపై దాడి

- ఐదుగురు అరెస్ట్
- రూ.9.520 నగదు స్వాధీనం

జలుమూరు: మండల పరిధిలోని రాణ వంశధార కాలవ గట్టుపై శనివారం జూదం ఆడుతూ పట్టుబడిన ఐదుగురుని స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.9,520 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ పి.పారినాయుడు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు.

సంక్షేమాన్ని వివరించేందుకే బస్సు యాత్ర



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజలకు జరిగిన సంక్షేమం , అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడానికే సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మండల స్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులతో బస్సు యాత్రపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజాసంక్షేమాన్ని అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రచార ఆర్భాటంతో శంకుస్థాపనలు చేసి పనులు విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభిస్తున్నామన్నారు. పాదయాత్ర, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తూ సామాజిక సాధికార ప్రభుత్వంగా వైఎస్సార్‌సీపీ చరిత్రలో నిలిచిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీకి తిరిగి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం పట్టం కట్టనుందన్నారు. ఈ నెల 7వ తేదీన ఆమదాలవలస పట్టణంలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

నేడు గంగువాడ రైల్వే ట్రాక్ పనులు

పాతపట్నం: మండలంలోని గంగువాడ గ్రామానికి అనుకుని ఉన్న రైల్వే గేటు వద్ద ఆదివారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రైల్వే ట్రాక్‌పై మరమ్మతులు చేపడుతున్నట్లు రైల్వే అధికారులు శనివారం తెలిపారు. పాతపట్నం–టెక్కలి రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు సహకరించాలన్నారు. తెంబూరు మీదుగా సారవకోట రహదారి మీదుగా వాహనాలు మళ్లిస్తున్నామని తెలిపారు. తెంబూరు మీదుగా పాతపట్నం రాకపోకలకు ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు, ప్రయాణికులు గమనించాలని రైల్వే అధికారులు తెలిపారు.

అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

పాతపట్నం: ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తహసీల్దార్ కె.రవిచంద్ర అన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని పాతపట్నం, తిడ్డిమి, చంగుడి, దశరథపురం , బగంతర గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను శనివారం పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదుకు ఆదివారం కూడా ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. ఎలక్షన్ డీటీ శైలజ, ఆర్‌ఐ భూవన్ కుమార్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు ప్రాధాన్యం ఇవ్వాలి

కొత్తూరు: ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో జరిగే ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వాలని తహసీల్దార్ చక్రవర్తి అన్నారు. కొత్తూరు మండలంలోని పోలింగ్ స్టేషన్ 247, 249, 250, 251, 252లలో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కును పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదులో బీఎల్‌ఓలు బాధ్యతలు తీసుకోవాలన్నారు.

పంట కోత ప్రయోగాలతో దిగుబడి అంచనా

కొత్తూరు: పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయటం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయం ఎంటీ సూర్యనారాయణ అన్నారు. కొత్తూరు మండలం కడుము గ్రామంలో శనివారం పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల ద్వారా పంట పండించటం జరిగిందన్నారు. పురుగుల మందులు, ఎరువుల పెట్టుబడి లేకుండా ఎకరానికి 16 బస్తాల దిగుబడి సాధించినట్లు వివరించారు. యూనిట్ ఇన్‌చార్జి బి.జనార్దనరావు, ఐసీఆర్పీ కేశవ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- కృష్ణాపురం పీఏసీఎస్ భవనం నిర్మాణానికి రూ.75.50 లక్షలతో శంకుస్థాపన



పీఏసీఎస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని ట్రెజరీ కార్యాలయానికి పక్కన ఉన్న కృష్ణాపురం పీఏసీఎస్ భవన నిర్మాణానికి రూ.75.50 లక్షల వ్యయంతో శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పీఏసీఎస్ ద్వారా మండలంలో వేలాది మందికి రుణాలను అందజేయడంతోపాటు పంటలను కొనుగోలు చేసి, రైతు సంక్షేమానికి నిరంతరం పనిచేస్తోందన్నారు. రైతులకు ఎన్నో విధాలుగా సేవలు అందజేస్తున్న ఈ కార్యాలయానికి సొంత భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీ స్థాయిలో సచివాలయం, రైతు భరోసా, ఆరోగ్య ఉపకేంద్రం, పాలసేకరణ కేంద్రాలను నిర్మించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సేవలను కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్లు తిర్లంగి రామారావు, నక్క కన్నబాబు, సీఈఓ వెంకటరమణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు

నరసన్నపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీన్ని స్వాగతిస్తూ ఏపీయూడబ్ల్యూజే నరసన్నపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి వైఎస్సార్ కూడలి వద్ద శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని, దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రారంభించేలా త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్యను ఏపీయూడబ్ల్యూజే నరసన్నపేట శాఖ అధ్యక్షుడు దేవ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, సాయిప్రసాద్, రాజాపు అప్పన్న, ఏపీయూడబ్ల్యూజే స్థానిక శాఖ సభ్యులు అరవింద్, జయవర్ధన్, మోహన్నాయుడు పాల్గొన్నారు.

గిరిజన మత్స్యకారుల అభ్యున్నతికి కృషి



బుడితిలో చేప పిల్లలను విడిచిపెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సారవకోట: గిరిజన మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు మత్స్యశాఖ ఏడీ టి.సంతోష్ కుమార్ తెలిపారు. మండలంలోని బుడితి, మాళువ, చిన్నగుజ్జువాడ, జమచక్రం గ్రామాల్లోలోని 13 చెరువుల్లో బొచ్చు, రేగండి, ఎర్రమేను రకాల చేపలను శనివారం చెరువుల్లో విడిచి ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో ఈ ఏడాది సెప్టెంబర్‌లో గిరిజనులతో ఐటీడీఏ పీఓ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారన్నారు. గిరిజన మత్స్యకారులు పలు సమస్యలు విన్నవించడంతో.. పీఓ సూచన మేరకు లక్షల రూపాయల విలువ చేసే చేప పిల్లలను చెరువుల్లో విడిచిపెట్టినట్లు తెలిపారు. వీటి ద్వారా గిరిజన మత్స్యకారులు ఆదాయం పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఎంపీడీఓ రాంబాబు, ఎఫ్‌డీఓ సురేష్ కుమార్, ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటేష్, సచివాలయ జేఏసీ కన్వీనర్ నక్క తులసీదాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ, జాడ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకు ప్రత్యేక శిబిరాలు



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి జయదేవి

నరసన్నపేట: జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనల మేరకు అర్హులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని నరసన్నపేట ఎన్నికల అధికారి జయదేవి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో శనివారం సమావేశం నిర్వహించారు. శని, ఆదివారాల్లో నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వారిగా బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు ఎప్పటికప్పుడు సమావేశమై చర్చించి, నకిలీ ఓట్లతోపాటు మరణించిన వారి ఓట్లు తొలగించాలన్నారు. కొత్తగా ఓటు కావాలన్నా, ఉన్న ఓట్లు తొలగించాలన్నా ముందు బీఎల్‌ఓల నుంచే ప్రతిపాదన రావాలని సూచించారు. తప్పులు లేని ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీల నాయకులు అందరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు. వీటిని పరిశీలించి అభ్యంతరాలు తెలియజేయవచ్చన్నారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు కణితి కృష్ణారావు, బొబ్బాది ఈశ్వరరావు, సురంగి నర్శింగరావు, బగ్గు రమణయ్య తదితరులు బీఎల్‌ఓల పనితీరు బాగులేదని ఆర్‌ఓ దృష్టికి తీసుకువచ్చారు. అందరూ ఏకగ్రీవంగా తీర్మానించి కొన్ని పేర్లు తొలగించాలని కోరినా పాతపేర్లు డ్రాఫ్ట్ జాబితాలో ఉన్నాయన్నారు. మృతి చెందిన పేర్లు ఉన్నాయని, ఒకే వ్యక్తి పేరు పలు గ్రామాల జాబితాల్లో ఉన్నాయని, వీటిని ఎప్పుడు తొలగిస్తారని ప్రశ్నించారు. నరసన్నపేట తహసీల్దార్ ఎ.సింహాచలం, జలుమూరు, సారవకోట, పోలాకి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ



దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సభ్యులు



పాతపట్నం: దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తున్న పోలీసులు

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలులోనికి తీసుకువచ్చిన దిశ యాప్ మహిళలకు రక్షణగా మారిందని ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ (డబ్ల్యూఈసీ) కోఆర్డినేటర్ శ్రీవిద్య అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు దిశ యాప్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఏ ప్రమాదంలో ఉన్నా దిశ యాప్ వినియోగించవచ్చన్నారు. కొన్ని నిమిషాల్లో పోలీసులు అందుబాటులోనికి వస్తారన్నారు. ప్రధానంగా విద్యార్థినులు ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లత, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సభ్యులు మహేశ్వరి, భాగ్యలక్ష్మి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద విద్యార్థులు, ప్రయాణికులు, వాహనదారులకు దిశ యాప్‌పై శనివారం అవగాహన కల్పించారు. పలువురు మహిళల ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. పోలీసులు, సచివాయల మహిళ పోలీసులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అదనపు ఆదాయం

సారవకోట: కూరగాయల సాగుతో అదనపు ఆదాయం లభిస్తుందని వ్యవసాయాధికారి కేసీహెచ్ వెంకటరావు సూచించారు. మండలంలోని చీడిపూడి గ్రామానికి చెందిన గేదెల లక్ష్మికి చెందిన 10 సెంట్లలో ఎంటీఎం విధానంలో చేపట్టిన కూరగాయాల సాగుపై శనివారం అవగాహన కల్పించారు. ఈ పద్ధతిలో తక్కువ స్థలంలో అన్ని రకాల కూరగాయలను ఏ విధంగా సాగు చేయవచ్చని, నిత్యం ఏ విధంగా ఆదాయం పొందవచ్చునో వివరించారు. వీహెచ్ఏ దిలీప్, యూనిట్ ఇన్‌చార్జి మోహన్, ఫార్మర్ సైంటిస్ట్ రోహిణి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న ఉపహార సంస్థ ప్రతినిధులు

పొందూరు: మండలంలోని లోలుగు గ్రామంలో విద్యార్థులకు ఉపహార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. సంస్థ నేషనల్ డైరెక్టర్ రజిత్‌కుమార్ శనివారం అందజేశారు. ఉపహార్ ఏరియా మేనేజర్ బీఎం పాల్, కో ఆర్డినేటర్ ఏసుదాసు, సీఎఫ్ లోపింటి అప్పారావు పాల్గొన్నారు.